తెలుగు దినపత్రిక

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice

వార్త పత్రిక

15-08-2026

శనివారం హైదరాబాద్

సంపుటి: (volume): I

సంచిక: (ISSUE): 188

PUBLISHED FROM HYDERABAD

పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక

సిరి

People's Voice

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575



తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice
వార్త పత్రిక
15-08-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 188
PUBLISHED FROM HYDERABAD   పేజీలు-8   వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు
స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# డిసెంబర్ 7నుంచి గ్లోబల్ సమ్మిట్



- ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- క్యూర్ పరిధిలో ఆటోలను ఈవీలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం.. ప్రచారం
- మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతలకు రూ.2,100 కోట్ల అంచనా
- కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

3

# టార్గెట్ బ్రదర్స్..



- టెస్సరాక్ట్ భూముల వివాదం..
- రేవంత్ కుటుంబం లక్ష్యంగా బీఆర్ఎస్
- కేటీఆర్ వ్యూహంతో సీఎం సోదరులపై రాజకీయ దాడి
- భూ కేటాయింపులపై తీవ్ర ఆరోపణలు
- కాంగ్రెస్ నుంచి పరిమిత స్పందనపై చర్చ
- కొండల్ రెడ్డికి కంపెనీతో సంబంధాలపై స్పష్టతకు డిమాండ్
- ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యమంటున్న బీఆర్ఎస్
- లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 14, సిరి న్యూస్:**
టెస్సరాక్ట్ భూముల కేటాయింపు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కొత్త వివాదానికి దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు రాజకీయంగా వేడి పెంచుతున్నాయి. సీఎం సోదరులు తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డిలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

**టెస్సరాక్ట్ భూములపై ఆరోపణలు**
టెస్సరాక్ట్ కంపెనీకి విలువైన ప్రభుత్వ భూములను

మిగతా 2వ పేజీలో..

# విద్యతోనే సామాజిక చైతన్యం

- మహనీయుల స్ఫూర్తితో విద్యావంతులు కావాలి
- జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభలో సీఎం

2



## నేరాల స్వరూపం మారుతోంది

సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్
రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన
డీజీపీ ఆనంద్ వెల్లడి

2



## ములుగు నుంచి తొలి అడుగు..

- రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు జిల్లా వేదిక
- రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు ఈనెల 16న శ్రీకారం
- పైలాన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2







## యూనిఫాం ఉద్యోగాలకు ఏడేళ్ల వయో సడలింపు

- నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు
- గత ఐదేళ్ల సడలింపునకు అదనంగా మరో రెండేళ్లు
- పోలీసు, ఎక్సైజ్, అటవీ సహా పలు శాఖలకు వర్తింపు
- రాబోయే ప్రత్యక్ష నియామకాల్లో ప్రయోజనం
- అభ్యర్థుల విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన

2

## ప్రతీ వ్యక్తికి భరోసాగా మా పాలన

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రాష్ట్ర, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఆగస్టు 14 , సిరి న్యూస్:**
ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్ర్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేలా, ప్రతి రైతు సంతోషంగా ఉండేలా, ప్రతి యువతకు భవిష్యత్‌పై భరోసా కలిగేలా తెలంగాణను అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..

## టీడీఆర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

2









2

## తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

## సీఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

3





## పుష్కరాల పనులు త్వరగా మొదలవ్వాలి

- ఈ నెలాఖరుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సిందే
- నాణ్యతలో రాజీ పడొద్దు.. శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి
- గోదావరి పుష్కరాలపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు

3

## 78 శౌర్య పురస్కారాలు

- సైనికుల ధైర్యసాహసాలకు రాష్ట్రపతి గౌరవం
- 13 మందికి మరణానంతరం పురస్కారాలు
- 9 కీర్తి చక్రాలు.. 19 శౌర్య చక్రాలు
- 89 'మెన్షన్స్ ఇన్ డిస్పాచెస్'కు కూడా గుర్తింపు

4



## నక్సల్స్ రహిత భారత్ దిశగా భారీ విజయం

- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశం
- 'ఆపరేషన్ సిందూర్'తో సైనిక శక్తి చాటాం
- సామాన్యులకు సత్వర న్యాయం అందాలి
- అభివృద్ధితో దేశం మరింత ముందుకు సాగాలి

4



## రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎదురుదాడి

- విదేశాంగ విధానంపై కాంగ్రెస్ నేత వ్యాఖ్యలకు కౌంటర్
- ఇందిరా గాంధీ, మోదీ ఆలింగనాల ఫొటోలు షేర్ చేసిన బీజేపీ ఎంపీ
- 'ఎప్పుడు పరిణతి చెందుతారు?' అంటూ ప్రహ్లాద్ జోషి విమర్శ
- మెలోనీ ప్రస్తావనపై బీజేపీ నేతల ఆగ్రహం



4

## యూనిఫాం ఉద్యోగాలకు
# ఏడేళ్ల వయో సడలింపు

**హైదరాబాద్, ఆగస్టు 15, సిరి న్యూస్:** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పోలీసు, ఫైర్ సర్వీసెస్, జైళ్లు, ఎస్పీఎఫ్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లోని యూనిఫాం ఉద్యోగాల నియామకాలకు గరిష్ట వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచింది. ఇప్పటికే ఇచ్చిన ఐదేళ్ల సడలింపునకు ఈ రెండేళ్లను అదనంగా కలపడంతో మొత్తం ఏడేళ్ల వయోపరిమితి సడలింపు లభించనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**అభ్యర్థుల విజ్ఞప్తితో..**
యూనిఫాం ఉద్యోగాల వయోపరిమితి ముగియడంతో నియామక పరీక్షలకు దూరమవుతున్నామని నిరుద్యోగ అభ్యర్థులు చాలాకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. వారి అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం అదనంగా మరో రెండేళ్ల సడలింపు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఏడాది మే 18న జారీ చేసిన జీవో నంబర్ 87 ద్వారా ఇప్పటికే ఐదేళ్ల సడలింపు కల్పించగా.. తాజాగా దానికి మరో రెండేళ్లు జత చేసింది.

**పలు శాఖల్లో ప్రత్యక్ష నియామకాలకు..**
తాజా ఉత్తర్వుల ప్రకారం పోలీసు, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లోని యూనిఫాం పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు ఈ సడలింపు వర్తించనుంది. రాబోయే నియామకాల్లో వయోపరిమితి కారణంగా అవకాశాన్ని కోల్పోయే అభ్యర్థులకు ఇది ప్రయోజనం కల్పించనుంది.

**రిక్రూట్‌మెంట్ సంస్థలకు ఉత్తర్వులు**
ప్రభుత్వ తాజా నిర్ణయానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశించారు. ఉత్తర్వుల ప్రతులను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖాధిపతులకు పంపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాబోయే పోలీసు, ఇతర యూనిఫాం ఉద్యోగాల నియామకాల్లో పోటీ పడేందుకు మరింత మంది నిరుద్యోగులకు అవకాశం లభించనుంది.

# టీడీఆర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఆగస్ట్ 14, సిరి న్యూస్:** ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్(టీడీఆర్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ జారీ, వినియోగ నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జివో 218 ద్వారా తెలంగాణ బిల్డింగ్ రూల్స్2012లో సవరణలు చేసింది. దీని ద్వారా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిలో టీడీఆర్ వినియోగానికి మరింత వెసులుబాటు కల్పించినట్లైంది. నూతన జీవో ప్రకారం ఇకపై హెచ్ఎండీఏ చేపట్టే ప్రాజెక్టుల కోసం అవసరమైన/స్వాధీనం చేసుకున్న భూములకు ఆ సంస్థే టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ చేయనుంది. జీహెచ్ఎంసి పరిధి సహా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ప్రజా ప్రయోజన/ప్రాజెక్టుల కోసం ఇచ్చే భూములకూ ఈ నియమం వర్తించనుంది. హెచ్ఎండీఏ జారీ చేసే టీడీఆర్ సర్టిఫికెట్‌ను ఆ సంస్థ పరిధిలో ఎక్కడైనా వినియోగించుకోవచ్చు/డిస్పోజ్ చేసుకోవచ్చు. అలాగే టీడీఆర్ జారీ పక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు. అదేవిధంగా టీడీఆర్‌కు సంబంధించిన వివరాలు, లెక్కలు, వినియోగంపై ఏకరీతి విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లకు టీడీఆర్ సర్టిఫికెట్ కాపీ అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బిల్డ్ నౌ వ్యవస్థలో టీడీఆర్ ప్రాసెసింగ్, జారీ, అకౌంటింగ్, వినియోగానికి అవసరమైన మార్పులూ చేసింది. గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది.

# ప్రతీ వ్యక్తికి భరోసాగా మా పాలన

మొదటిపేజీ తరువాయి

పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, దేశ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు అండగా రైతుభరోసా, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదవాడి ఇంట్లో వెలుగు నిండినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం గౌరవంగా జీవించే తెలంగాణ నిర్మాణమే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఫలాలు చివరి పేదవాడి ఇంటికి చేరినప్పుడే అభివృద్ధికి అసలైన అర్థం ఉంటుందన్నారు. అలా అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వ పనిచేస్తోందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మరింత బలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల ఆశీస్సులతో.. పేదల ముఖాల్లో చిరునవ్వులు, ప్రతి ఇంటా వెలుగులు నింపే దిశగా మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మరింత బలంగా ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి తెలంగాణ కుటుంబంలో కొత్త ఆశలు, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

- మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు

**హైదరాబాద్, ఆగస్టు 14, సిరి న్యూస్:** తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్‌స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి.సత్యారావు, కె.సందీప్ కుమార్, జె.వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది.




# విద్యతోనే సామాజిక చైతన్యం

- మహనీయుల స్ఫూర్తితో విద్యావంతులు కావాలి
- ఈసారి అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం
- నైపుణ్యం ఉంటేనే ఉద్యోగావకాశాలు
- అందుకే విద్యావ్యవస్థలో సంస్కరణలు
- ఇంత మంచి ప్రభుత్వం మళ్లీ రాదు
- జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభలో సీఎం

**హైదరాబాద్, ఆగస్టు 14, సిరి న్యూస్ :** చదవు ఒక్కటే ఆత్మగౌరవాన్ని, గుర్తింపును ఇస్తుంది.. తలెత్తుకునేలా చేస్తుంది.. కుల నిర్మూలన జరగాలన్నా సామాజిక చైతన్యం రావాలన్నా అందరూ కలిసి కట్టుగా చదువుకోవడం, జీవించడం ద్వారా సాధ్యం అవుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొస్తున్నామన్నారు. నెక్లెస్ రోడ్డులో జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఒక వైపు అంబేద్కర్, మరో వైపు ఇందిరా గాంధీ, ఇంకో వైపు పీవీ నరసింహారావు, మరో వైపు జ్యోతి బాపూలే విగ్రహాలను ఇక్కడ ఆవిష్కరించుకున్నామని, వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. నెక్లెస్ రోడ్డు చౌరస్తా ఇప్పుడు అద్భుతమైన చౌరస్తాగా మారిందన్నారు. 150 యేళ్ల క్రితం జ్యోతి బాపూలే చదువు ఒక్కటే మార్గమని, తను చదువుకోవడమే కాక తన సతీమణిని చదివించడం ద్వారా ఆదర్శంగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఈ తరం కూడా ఆదర్శ పురుషుడిగా ఆయనను స్మరించుకుంటున్నామంటే అది వారి ఆలోచనా గొప్పతనం అని అన్నారు. తమ ప్రభుత్వంలో జ్యోతి బాపూలే ఆలోచనలను కొనసాగిస్తున్నామంటూ విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. నర్సరీ నుంచి బ్రేక్ ఫాస్ట్‌తోపాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరం నుంచి రూ.2400 కోట్ల ఫీజు రీయింబర్స్‌ను అడ్వాన్స్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నామని సీఎం వివరించారు. ఏటా రూ.2300 వేల కోట్లను విద్యార్థుల ఖాతాల్లోకి ఫీజు రీయింబర్స్‌మెంట్ వేస్తామని, ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంటే నెలలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల ఖాతాల్లో పడుతుందని చెప్పారు. ఫీజులు కట్టలేదని సర్టిఫికెట్లు ఇవ్వమని ఏ కాలేజీ చెప్పకుండా ముందుగానే ఫీజులు చెల్లిస్తామన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు విద్యతోపాటు స్కిల్స్ నేర్పిస్తున్నామని తెలిపారు. సర్టిఫికెట్లు ఉంటే సరిపోదు.. స్కిల్స్ ఉంటే ఉపాధి లభిస్తుంది అని స్పష్టం చేశారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో రూ.2 లక్షలతో నర్సింగ్ ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి.. సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలి.. ఐటీ నిపుణులు కూడా ఉద్యోగాలు పోయి వెనక్కి వస్తున్నారు అని అన్నారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2000 స్టైఫండ్ ఇస్తున్నామని, విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పుతున్నామని సీఎం చెప్పారు. గ్రూప్1 నియామకాలు చేపడితే అందులో 60 శాతం మంది బీసీలు ఉన్నారు.. ఇప్పుడు నూటికి నూరు మార్కులు వచ్చిన విద్యార్థులు 90 శాతం మంది ఉంటున్నారు.. విద్యతో పోటీ బాగా పెరిగిందన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని వివరించారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకువస్తే నగదు నజరానాలతోపాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది అని ఆయన హామీ ఇచ్చారు. చదువుకుంటేనే అవకాశాలు వస్తాయంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యంతో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు దశాబ్దాలు కొట్లాడారు.. మీ రేవంతన్న దేశంలోనే మొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేసి సమస్యను పరిష్కరించారు అని చెప్పారు. బీసీ జనగణన చేయడానికి దేశంలో ఎవరూ ధైర్యం చేయలేదు.. కానీ మేం యేడాదిలో బీసీ జనగణన చేసి బీసీల లెక్క తేల్చాం అన్నారు. కులగణనలో భాగస్వామ్యం పంచుకోకుండా మాజీ ముఖ్యమంత్రులు, మాజీ వ్యతిరేకించారని విమర్శించారు. కులగణన చేసిన మొదటి రాష్ట్రం, చివరి రాష్ట్రం మనదే అన్నారు. బలహీనవర్గాలకు ఉద్యోగాలు కల్పించాలంటే వాళ్ల లెక్క ఉండాలి.. అందుకే కులగణన చేశామని చెప్పారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ వెళ్తున్నామని, గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు పెంచుకోండి, చెప్పులు కుట్టుకోండి, చేపలు పట్టుకోమని చెప్పింది.. బీసీలు రాజ్యాధికారంలో భాగం అడుగుతారన్న ఉద్దేశంతోనే గొర్రెలు, బర్రెలు పెంచుకోమని చెప్పారని విమర్శించారు. ఈ సమాజం చదువుకోవద్దా.. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. చదవు ఒక్కటే తలరాతలు మారుస్తుంది.. తెలంగాణను మారుస్తుంది.. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం.. తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టడానికి చదువే మార్గం అని ఉద్ఘాటించారు. జ్యోతి బాపూలేను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చట్టసభల్లోకి రావాలి.. డాక్టర్లు, ఇంజనీర్లు కావాలి అని పిలుపునిచ్చారు. నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాది.. నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించే బాధ్యత నాది.. మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా.. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు.. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి అని సీఎం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, అజరుద్దీన్, విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంత రావు, కె.కేశవ రావు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఆర్ కృష్ణయ్య, సురేష్ షెట్కర్, ఎంఎల్ఏలు దానం నాగేందర్, నవీన్ యాదవ్మం, దుల సామేల్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ప్రకాష్ గౌడ్, శ్రీ గణేష్, బీసీ సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ పాలన : భట్టి
బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణం కట్టుకుని ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. విద్య, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పూలే ఆలోచనలను అమలు చేస్తున్నామన్నారు. సామాజిక అసమానతలను పారద్రోలి అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను ఆవిష్కరించుకోవ□డం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను కేవలం 300మందికే ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సంఖ్యను 700కు పెంచినట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రంలో శాస్త్రీయంగా కులగణన(సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని భట్టి గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేవని సభలో ఆర్. కృష్ణయ్య ప్రస్తావించిన అంశంపై ఆయన స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఏడాది కాలంలోనే ఒక్కో భవనానికి రూ.200 కోట్లు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా వంద ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లు వచ్చిన వెంటనే రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ చార్జీలు 40శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకునేది వారి మార్గంలో ప్రయాణించి, వారు చెప్పిన సిద్ధాంతాలను అమలు చేసేందుకు, స్ఫూర్తి పొందడానికేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఆ మహానుభావుల స్ఫూర్తి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చాలా స్పష్టంగా కనిపిస్తోందంటూ వారి విగ్రహావిష్కరణలో పాలుపంచుకునే అవకాశం రావడం సంతోషం కలిగిస్తోందన్నారు.

# ములుగు నుంచి తొలి అడుగు..

- రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు జిల్లా వేదిక
- రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు ఈనెల 16న శ్రీకారం
- పైలాన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 14, సిరి న్యూస్ :** రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసం ధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వన రులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి కార్యక్రమాన్ని క్షేత్రస్థా యిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు. రహదారుల నిర్మాణాన్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం. అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభవేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టమవుతోంది.




## నేరాల స్వరూపం మారుతోంది

**హైదరాబాద్, ఆగస్టు 14 , సిరి న్యూస్:** నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారినపడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని, ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు. తాము ఎంత అడ్డుకట్ట వేస్తున్నా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్తగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు.

# టార్గెట్ బ్రదర్స్..

మొదటిపేజీ తరువాయి

తక్కువ ధరకు కేటాయించారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ కంపెనీ వెనుక సీఎం సోదరుడు కొండల్ రెడ్డి ఉన్నారంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. అధికారాన్ని ఉపయోగించి కుటుంబ సభ్యులకు ప్రయోజనం కల్పించారనే ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.

**కాంగ్రెస్ నుంచి పరిమిత స్పందన**
బీఆర్ఎస్ ఆరోపణలకు కాంగ్రెస్ నుంచి ఆశించిన స్థాయిలో ఎదురుదాడి కనిపించడం లేదన్న చర్చ జరుగుతోంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రం భూ కేటాయింపులు నిబంధనల ప్రకారమే జరిగాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన పారిశ్రామిక విధానంలోని నిబంధనలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా పాటిస్తోందని తెలిపారు.

**సంబంధాలపై స్పష్టతకు డిమాండ్**
టెస్సరాక్ట్ కంపెనీతో కొండల్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టంగా ప్రకటించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. భూ కేటాయింపుల నిబంధనలపై మాత్రమే అధికార పక్షం వివరణ ఇస్తోందని, కంపెనీ యాజమాన్యంతో సీఎం సోదరుడికి సంబంధం ఉందా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నిస్తోంది.

**కుటుంబ పాలన అంశాన్ని తెరపైకి**
టెస్సరాక్ట్ వివాదాన్ని రాజకీయంగా విస్తరించడం ద్వారా గతంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చేసిన కుటుంబ పాలన, అవినీతి ఆరోపణలను తిరిగి ఆ పార్టీపైకి మళ్లించాలన్న వ్యూహంతో కేటీఆర్ ముందుకు వెళ్తున్నారని రాజకీయ వర్గాల్లో విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సీఎం కుటుంబంపై ఆరోపణల ద్వారా ప్రభుత్వంపై ప్రతికూలత పెంచడమే లక్ష్యమని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

**లోకాయుక్తకు బీఆర్ఎస్ ఫిర్యాదు**
టెస్సరాక్ట్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు కేటాయించారంటూ బీఆర్ఎస్ నేతలు లోకాయుక్తను ఆశ్రయించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలతో కూడిన బృందం శుక్రవారం ఫిర్యాదు చేసింది. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని సుమారు రూ.7 కోట్లకే కేటాయించారని ఆరోపించింది.

భూ కేటాయింపులను రద్దు చేసి, ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్రపై విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఆరోపణలకు ప్రభుత్వం పత్రాలు, భూ కేటాయింపు నిబంధనలు, కంపెనీ యాజమాన్య వివరాలతో స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# డిసెంబర్ 7నుంచి 'గ్లోబల్ సమ్మిట్'

హైదరాబాద్, ఆగస్ట్ 14, సిరి న్యూస్:

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాక ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి డియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతోపాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు, వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**మరో ఏడు స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు**

ఈ సమావేశంలో కొత్తగా ఆమోదించిన ఏడు స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని కేబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల ఫేజ్ 2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతోపాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# సీఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

హైదరాబాద్, ఆగస్టు 14, సిరి న్యూస్ :

తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి స్పష్టత వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారన్నారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు చేశారు. భూముల విలువ ఎక్కువగా ఉన్న చోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమేనని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై మోదీ ఫొటో పెట్టాలి

- **అన్ని సరుకులను ప్రజలకు ఇవ్వాలి**
- **బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్**



న్యూఢిల్లీ, ఆగస్టు 14, సిరి న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద అధిక మొత్తంలో ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని ఆక్షేపించారు. రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. పెంచిన రేషన్ డీలర్ల కమీషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని, బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ డిమాండ్ చేశారు.

# నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం

- **ఆ విషయమే చెప్పాను తప్ప ఎవ్వరినీ నొప్పించలేదు**
- **మరోమారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్**

యాదాద్రి, ఆగస్టు 14, సిరి న్యూస్:

కాంగ్రెస్‌లో బయటనుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం చేసిన ఈ వ్యాఖ్యలపై శుక్రవారం మరోసారి మీడియాకు ఆయన స్పష్టత ఇచ్చారు. యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా పార్టీ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణచి వేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర వి☐డియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పనిచేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల☐", సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు.

**రాజగోపాల్ వ్యాఖ్యలు సరికాదు :**
**పీసీసీ చీఫ్ మహేష్ పీసీసీ**



కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. .పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడద'ని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారన్న రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

# స్మార్ట్‌గా మారుతోన్న ప్రజా పంపిణీ వ్యవస్థ

- **ట్యాంపరింగ్‌కు అవకాశం లేని కొత్త స్మార్ట్ రేషన్ కార్డు**
- **నేడు సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా విడుదల**

సంగారెడ్డి, ఆగస్టు 14, సిరి న్యూస్ :

ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. పంద్రాగస్టును పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో శనివారం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేస్తారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే రేషన్ కార్డులుగా ఉపయోగపడుతుండగా అవి చినిగిపోతూ ఇబ్బందిపడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరికొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. సంగారెడ్డిలో సీఎం లాంఛనంగా ప్రారంభించిన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాలజీతో స్మార్ట్ రేషన్ కార్డులు ముద్రించారు.

# బావమరిది మృతికి కేసీఆర్ సంతాపం

- **భౌతికి కాయం వద్ద నివాళులు**

హైదరాబాద్, ఆగస్ట్ 14, సిరి న్యూస్ :

అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థీవ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళులు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.



# పుష్కరాల పనులు త్వరగా మొదలవ్వాలి

హైదరాబాద్, ఆగస్టు 14, సిరి న్యూస్:

గోదావరి పుష్కరాలు2027 నిర్వహణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. టెండర్ ప్రక్రియను ఈనెలాఖరుకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు అధ్యక్షతన గోదావరి పుష్కరాలుపై సచివాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్‌ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆయన సూచించారు. అన్ని శాఖలు సమష్టిగా పనిచేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతమవుతాయన్నారు. భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, దనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ ప్రాథమిక కార్యాచరణ నివేదికపై సమీక్ష**

పుష్కరాల సందర్భంగా పాత ఐదు జిల్లాల్లోని 85 పుష్కర ఘాట్లు, వాటికి సమీపంలో ఉన్న 22 ఆర్టీసీ బస్ స్టేషన్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ప్రతిపాదించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్ స్టేషన్లలో భవనాలు, ఫ్లాట్‌ఫారాలు, ప్రయాణికుల సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సి ఉంది. డిజాస్టర్ బోట్స్, రెస్క్యూ టీమ్స్, హైడ్రా వంటి బృందాలు సమన్వయం చేసుకునేల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్కో బస్ స్టేషన్ అభివృద్ధికి సుమారు రూ.3 కోట్లు అవసరమని, 22 బస్ స్టేషన్లకు మొత్తం రూ.66 కోట్లు అవసరం ఉందని అంచనా వేశారు. పెరిగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బస్ షెల్టర్లు, ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతాలు, పార్కింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఒక్కో ప్రాంతానికి సుమారు రూ.కోటి చొప్పున 22 ప్రాంతాలకు మొత్తం రూ.22 కోట్లు అవసరమని అంచనా. శాశ్వత ఆర్టీసీ బస్ స్టేషన్లు లేని ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టేషన్లు, ప్రయాణికుల హోల్టింగ్ ఏరియాలు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

**మొత్తం మౌలిక వసతుల వ్యయం**

బస్ స్టేషన్ల ఆధునికీకరణకు రూ.66 కోట్లు, తాత్కాలిక బస్ షెల్టర్లు, ఇతర సౌకర్యాలకు రూ.22 కోట్లు మొత్తం రూ.88 కోట్లు అవసరం. మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున ఆర్టీసీ బస్సులకు ప్రస్తుతం మహిళా ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉంది. పుష్కరాల సమయంలో మరింత రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున గత పుష్కరాలతో పోలిస్తే సుమారు 30% అదనంగా బస్సులను నడపాలని ప్రతిపాదించారు. ప్రయాణికుల డిమాండ్‌నుబట్టి ఘాట్లు - ఆర్టీసీ బస్ స్టేషన్ల మధ్య కనెక్టివిటీ పెంచుతారు. అత్యధిక రద్దీ ఉండే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటారు. పార్కింగ్ ప్రాంతాలు, తాత్కాలిక బస్ షెల్టర్లు, ఘాట్ల మధ్య షటిల్ బస్సులు ఏర్పాటు చేస్తారు. అన్ని గుర్తించిన ఘాట్లు, సంబంధిత బస్ స్టేషన్లు, దూరాలు, రోడ్డు మార్గాలు, కనెక్టివిటీ వివరాలతో సమగ్ర రూట్ మ్యాప్ రూపొందిస్తారు.

**ఆర్టీసీ ముందస్తు కార్యాచరణ**

పుష్కరాల సందర్భంగా భక్తుల రవాణా సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసింది. రాష్ట్రం నలుమూలల నుండి బస్సుల నడపడమే కాక ఆంధ్రపదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుండి వచ్చే భక్తులకు ప్రజా రవాణాలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నది. టీజీఎస్ ఆర్టీసీ వివిధ రీజియన్ల పరిధిలోని పుష్కర ఘాట్లు, వాటికి కేటాయించిన బస్సు డిపోలు, ప్రణాళిక ప్రకారం బస్సులు, ట్రిప్పులు, ఘాట్ల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి.కరీంనగర్ రీజియన్ పరిధిలో ప్రధాన ఘాట్లు : ధర్మపురి, ఎర్దండి, కాళేశ్వరం, వాల్గొండ.

డిపోలు: గోదావరిఖని, హుస్నాబాద్, హుజురాబాద్, జగిత్యాల, కరీంనగర్1, కరీంనగర్2, కోరుట్ల, మంథని, సిరిసిల్ల, వేములవాడ. పుష్కరాల్లో భాగంగా ధర్మపురి, కాళేశ్వరంలకు అత్యధిక సంఖ్యలో బస్సులు, ట్రిప్పులను ప్రణాళిక సిద్ధం చేశారు.

నిజామాబాద్ రీజియన్ ప్రధాన ఘాట్లు : పోచంపాడ్, కందకుర్తి, తడపాకల, దొంచంద, గుమిర్యాల్, సావేల్, తుంగిని, ఉమ్మెడ, బాసర, తాడ్బిలోలి, కోస్లీ, బినోలా. డిపోలు: ఆర్మూర్, కామారెడ్డి, నిజామాబాద్ 1, బాన్స్ వాడ, బోధన్ కల్పించాల్సిన సౌకర్యాలు: పోచంపాడ్, కందకుర్తి, దొంచంద, తాడ్బిలోలి తదితర ప్రాంతాల్లో నీరు, విద్యుత్ దీపాలు, బల్లలు టెంట్లు

ఆదిలాబాద్ రీజియన్ ప్రధాన ఘాట్లు : బాసర, ముధోల్, నిర్మల్, ఖానాపూర్, మంచేరియల్, జెన్నారం, లక్సెట్టిపేట మొదలైనవి డిపోలు : బైంసా, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరానికి చెందిన సిటీ బస్సులు, నిర్మల్, మంచిర్యాల

విశేషం : బాసర పుణ్యక్షేత్రానికి హైదరాబాద్, సికింద్రాబాద్ నగర డిపోలతోపాటు బైంసా డిపో నుండి అధిక సంఖ్యలో ప్రత్యేక బస్సులు కేటాయించారు.

వరంగల్ రీజియన్ ప్రధాన ఘాట్లు : కాళేశ్వరం, రామన్నగూడెం, మంగపేట, ముళ్లకట్టు.

డిపోలు: హనుమకొండ, నర్సంపేట, తొర్రూరు, జనగామ, పరకాల, భూపాలపల్లి

కల్పించాల్సిన సౌకర్యాలు : కాళేశ్వరం ప్రాంతంలో ప్రయాణికుల రద్దీ కోసం తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు.

ఖమ్మం రీజియన్ ప్రధాన ఘాట్లు : భద్రాచలం, పర్ణశాల, రామానుజవరం, చినరావిగూడెం, మోతేగడ్డ, దుమ్ముగూడెం, ఎదుళ్ల బయ్యారం, కొత్తగూడెం, చింతిర్యాల, నెల్లిపాక.

సంబంధిత డిపోలు: ఖమ్మం, మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లెందు, మధిర భద్రాచలం

విశేషం: భద్రాచలం, పరిసర ప్రాంతాల ఘాట్లకు భక్తులు సులువుగా చేరుకునేలా మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం డిపోల ద్వారా విస్తృత బస్సు సర్వీసులు సిద్ధం చేశారు.

**ఘాట్ల వద్ద ఆర్టీసీ చేయనున్న ప్రాథమిక ఏర్పాట్లు, అవసరాలు**

తాగునీరు : నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని కందకుర్తి, పోచంపాడ్, తాడ్బిలోలి వంటి ప్రధాన ఘాట్ల వద్ద ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం. ఎండ, వర్షం నుండి భక్తులను కాపాడేందుకు టెంట్లు, విశ్రాంతి తీసుకోవడానికి బల్లల ఏర్పాటు. ఘాట్లు, బస్ పాయింట్ల వద్ద రాత్రి సమయంలో రక్షణ కోసం వెలుగునిచ్చే హైమాస్ట్ లైట్ల నిర్వహణ.

**తాత్కాలిక బస్ టెర్మినల్స్**

కాళేశ్వరం, ఇతర కిక్కిరిసిన ప్రదేశాల్లో బస్సులు నిలపడానికి, ప్రయాణికులు సులువుగా ఎక్కడానికి ప్రత్యేక తాత్కాలిక బస్ స్టేషన్ల ఏర్పాటు



# ఎర్రకోట వద్ద బాంబు దాడులకు పాల్పడతాం

- బెదిరింపు ఈ-మెయిల్
- అప్రమత్తమైన భద్రతా బలగాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 , సిరి న్యూస్:**

దేశ రాజధాని రేపటి స్వాతంత్ర్య దిన వేడుకలకు సిద్ధమవుతోన్న వేళ ఢిల్లీలో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన ఒక బెదిరింపు ఈమెయిల్ భద్రతా దళాలను, పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట వద్ద ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించే సమయంలోనే దాడులకు పాల్పడతామని ఆగంతకులు ఆ మెయిల్‌లో హెచ్చరించడం సంచలనంగా మారింది. ఆగస్టు 15న ఎర్రకోట లక్ష్యంగా బాంబు పేలుళ్లకు పాల్పడతామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు పోలీసు యూనిఫామ్‌లో ఎర్రకోట ప్రాంగణంలోకి ప్రవేశించి ఈ దాడులకు పాల్పడే అవకాశం ఉందని వెల్లడించారు. దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ సందేశమిచ్చే అత్యంత కీలక సమయంలోనే ఈ పేలుళ్లు జరుపుతామని సవాలు విసిరారు. 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక హింసాకాండకు బాధ్యులైన రాజకీయ నేతలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. బెదిరింపు ఈమెయిల్ రాగానే ఢిల్లీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, ఇంటెలిజెన్స్ వర్గాలు తక్షణమే రంగంలోకి దిగాయి. స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగే ఎర్రకోట పరిసర ప్రాంతాలలో భద్రతను అత్యున్నత స్థాయికి పెంచారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, దీని వెనుక ఉన్న ఐపీ అడ్రస్ ఏంటనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. పోలీస్ డ్రస్‌లో వస్తారన్న హెచ్చరికల నేపథ్యంలో భద్రతా విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పునఃపరిశీలించడం, తనిఖీలు చేపట్టడం ప్రారంభించారు.





# రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎదురుదాడి

- విదేశాంగ విధానంపై కాంగ్రెస్ నేత వ్యాఖ్యలకు కౌంటర్
- ఇందిరా గాంధీ, మోదీ ఆలింగనాల ఫొటోలు షేర్ చేసిన బీజేపీ ఎంపీ
- 'ఎప్పుడు పరిణతి చెందుతారు?' అంటూ ప్రహ్లాద్ జోషి విమర్శ
- మెలోనీ ప్రస్తావనపై బీజేపీ నేతల ఆగ్రహం
- రాహుల్ వ్యాఖ్యలు అనుచితమంటూ బన్సూరీ స్వరాజ్ మండిపాటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14, సిరి న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. విదేశీ దేశాల నేతలను కౌగిలించుకోవడం విదేశాంగ విధానం కాదంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ జాతీయ సదస్సులో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పాత ఫొటోలు, వీడియోలతో సమాధానం ఇచ్చారు.

**ఇందిరా ఫొటోలతో కౌంటర్**

రాహుల్ వ్యాఖ్యలకు స్పందిస్తూ నిశికాంత్ దూబే సామాజిక మాధ్యమంలో పలు ఫొటోలను పంచుకున్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ క్యూబా విప్లవ నేత ఫిడెల్ కాస్ట్రో, పాలస్తీనా నాయకుడు యాసర్ అరాఫత్‌లను ఆలింగనం చేసుకున్న దృశ్యాలను అందులో ఉంచారు. 2018లో లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ఆలింగనం చేసుకున్న ఫొటోను కూడా ఆయన షేర్ చేశారు.

**మోదీని అవమానించారంటూ..**

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా రాహుల్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ ఎప్పుడు పరిణతి చెందుతారని ప్రశ్నించారు. వరుసగా మూడుసార్లు మోదీకి ప్రజలు అధికారం అప్పగించారని, ప్రధానిని అవమానించడం ద్వారా కోట్లాది మంది ఓటర్ల తీర్పును అవమానిస్తున్నారని విమర్శించారు. వంశపారంపర్య రాజకీయాలను ప్రజలు తిరస్కరించిన విషయాన్ని రాహుల్ గుర్తించాలని అన్నారు.

**మెలోనీ ప్రస్తావనపై వివాదం**

ఢిల్లీలో గురువారం జరిగిన కాంగ్రెస్ క్రియేటివ్ కాంగ్రెస్ జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ విదేశాంగ విధానంపై ప్రధాని మోదీని విమర్శించారు. విదేశీ నేతలను కౌగిలించుకోవడమే విదేశాంగ విధానం అన్న ఆలోచన ప్రధానికి ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను కౌగిలించుకున్నారు. దీనిపై సందీప్ దీక్షిత్ ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ప్రస్తావిస్తూ వ్యాఖ్య చేయగా.. తాను ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని రాహుల్ బదులిచ్చారు.

**భాషపై బీజేపీ అభ్యంతరం**

మెలోనీ ప్రస్తావనతో కూడిన రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. రాహుల్ ఉపయోగించిన భాష అనుచితంగా ఉందంటూ విమర్శించారు. ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల పరిధిని దాటాయని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు

# 78 శౌర్య పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14, సిరి న్యూస్:**

స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు దేశ రక్షణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు కేంద్ర ప్రభుత్వం గౌరవం ప్రకటించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 78 శౌర్య పురస్కారాలు, 89 'మెన్షన్స్ ఇన్ డిస్పాచెస్'కు ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి భవన్ శుక్రవారం సాయంత్రం పురస్కారాల జాబితాను విడుదల చేసింది. మొత్తం 78 శౌర్య పురస్కారాల్లో 13 మందికి మరణానంతరం ఈ గౌరవం లభించనుంది. సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, కేంద్ర భద్రతా బలగాల సిబ్బంది ప్రదర్శించిన అసాధారణ తెగువకు ఈ పురస్కారాలు అందనున్నాయి.

**9 మందికి కీర్తి చక్రాలు**

శాంతికాలంలో ఇచ్చే రెండో అత్యున్నత శౌర్య పురస్కారమైన కీర్తి చక్రను ఈసారి తొమ్మిది మందికి ప్రకటించారు. ఆర్మీకి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ మాన్యో ఫ్రాన్సిస్, మేజర్ జితేంద్ర రాఠీ, హవల్దార్ గజేంద్ర సింగ్‌లకు ఈ గౌరవం దక్కనుంది. గజేంద్ర సింగ్‌కు మరణానంతరం పురస్కారం లభించనుంది. కేంద్ర భద్రతా బలగాలకు చెందిన హెడ్ కానిస్టేబుల్ జగ్బీర్ సింగ్, కానిస్టేబుల్ జస్వంత్ సింగ్, బల్విందర్ సింగ్, తారిఖ్ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ బషీర్ అహ్మద్, ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్‌లకు కూడా కీర్తి చక్రాలు ప్రకటించారు.

**మేజర్ ఆదిత్యకు శౌర్య చక్ర బార్**

అస్సాం రైఫిల్స్‌కు చెందిన మేజర్ ఆదిత్య ప్రతాప్ సింగ్‌కు శౌర్య చక్ర బార్ లభించనుంది. గతంలో ఆయనకు శౌర్య చక్ర పురస్కారం లభించింది. అదే పురస్కారం మరోసారి దక్కినప్పుడు కొత్త పతకానికి బదులుగా ఇప్పటికే ఉన్న రిబ్బన్‌కు బార్‌ను జత చేస్తారు.

**19 మందికి శౌర్య చక్రాలు**

ఈ ఏడాది 19 మందికి శౌర్య చక్రాలను ప్రకటించారు. వీరిలో మేజర్ పరమవీర్, మేజర్ తరుణ్ వాసుదేవన్, నాయిబ్ సుబేదార్ శంకర్ రామ్, హవల్దార్ జగ్తార్ సింగ్, లాన్స్ నాయక్ నరేంద్ర సింధు ఉన్నారు. నరేంద్ర సింధుకు మరణానంతరం పురస్కారం లభించనుంది. నౌకాదళానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ శివం కుమార్, వైమానిక దళానికి చెందిన స్క్వాడ్రన్ లీడర్ సుధీర్ కుమార్‌కు కూడా శౌర్య చక్రాలు ప్రకటించారు. కేంద్ర భద్రతా బలగాలకు చెందిన ఆరుగురికి ఈ పురస్కారం దక్కనుంది.

**36 మందికి సేనా పతకాలు**

ఐదుగురు అధికారులకు సేనా పతకం బార్లు, మరో 36 మందికి సేనా పతకాలను ప్రకటించారు. వీరిలో కల్నల్ పుష్కర్ విజయ్ చౌదరి, మేజర్ మోహిత్ పోడియా, కెప్టెన్ కరణ్ సింగ్ చీమా, కెప్టెన్ అన్షుమాన్ సింగ్, సుబేదార్ పవన్ కుమార్ ఉన్నారు. సుబేదార్ ప్రభాత్ గౌర్, లాన్స్ హవల్దార్ పలాష్ ఘోష్, సిపాయి హర్మిందర్ సింగ్ సహా ఐదుగురికి మరణానంతరం సేనా పతకాలు లభించనున్నాయి. నౌకాదళం, వైమానిక దళానికి చెందిన పలువురు సిబ్బందికి కూడా సేనా పతకాలు ప్రకటించారు.

**89 మందికి ప్రత్యేక గుర్తింపు**

విశిష్ట సేవలకు గుర్తింపుగా 89 'మెన్షన్స్ ఇన్ డిస్పాచెస్'కు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. వీరిలో 75 మంది సైన్యానికి, నలుగురు నౌకాదళానికి, 10 మంది వైమానిక దళానికి చెందినవారు ఉన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రకటించిన ఈ పురస్కారాలు దేశ రక్షణలో సేవలందిస్తున్న సాయుధ దళాల సిబ్బంది ధైర్యసాహసాలకు గౌరవ సూచకంగా నిలవనున్నాయి.

# 'బొద్దింక' వ్యాఖ్యలపై సీజేఐ వివరణ

- తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న సూర్యకాంత్
- యువతను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేశారని ఆవేదన
- కోర్టు కార్యకలాపాల అసంపూర్ణ వీడియోలపై ఆందోళన
- మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- హక్కులతో పాటు బాధ్యతలు గుర్తుంచుకోవాలని పిలుపు





**న్యూఢిల్లీ, ఆగస్టు 15, సిరి న్యూస్:**

తన 'బొద్దింక' వ్యాఖ్యలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మరోసారి వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించి దేశ యువతను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు కార్యకలాపాలకు సంబంధించిన అసంపూర్ణ వీడియో క్లిప్‌లను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. డీడీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ ఈ అంశాలపై స్పందించారు.

**వ్యాఖ్యలను వక్రీకరించారంటూ..**

మే 15న సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా నకిలీ డిగ్రీల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరిని సీజేఐ సూర్యకాంత్ 'బొద్దింకలతో' పోలుస్తూ వ్యాఖ్యలు చేశారు. అలాంటి వ్యక్తులు సామాజిక మాధ్యమాలు, ఆర్టీఐ కార్యకర్తల ముసుగులో వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన అప్పట్లో పేర్కొన్నారు. అయితే ఆ వ్యాఖ్యలను వక్రీకరించి యువతను 'బొద్దింకలు'గా పోల్చారంటూ తనపై తప్పుడు ప్రచారం జరిగిందని సీజేఐ తాజాగా స్పష్టం చేశారు.

**అసంపూర్ణ క్లిప్‌లపై ఆందోళన**

కోర్టు కార్యకలాపాలకు సంబంధించిన వీడియోలను సందర్భంతో సంబంధం లేకుండా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం సరికాదని సీజేఐ అన్నారు. తాను చెప్పిన విషయాన్ని వక్రీకరించి యువతను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడం దురుద్దేశపూరిత చర్యగా అభివర్ణించారు. న్యాయస్థానాల్లో జరిగిన పూర్తి సంభాషణను పరిగణనలోకి తీసుకోకుండా చిన్న వీడియో క్లిప్‌ల ఆధారంగా అభిప్రాయాలు ఏర్పడటం సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు.

**హక్కులతో పాటు బాధ్యతలు**

కోర్టు కార్యకలాపాలపై వార్తలు అందించే సమయంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీజేఐ సూచించారు. సమాజంలో సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాకుండా రాజ్యాంగపరమైన బాధ్యత కూడా అని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు, ముద్రిత మాధ్యమాలు లేదా ఇతర వేదికల్లో ఉన్నవారితో పాటు సాధారణ పౌరులకూ హక్కులు, బాధ్యతలు ఉంటాయని చెప్పారు.

**బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

హక్కులు ముఖ్యమైనవే అయినప్పటికీ వాటిని వినియోగించే క్రమంలో బాధ్యతలను కూడా నిర్వర్తించే సామర్థ్యం ప్రతి ఒక్కరికీ ఉండాలని సీజేఐ సూచించారు. ముఖ్యంగా న్యాయస్థానాల కార్యకలాపాలు, ప్రజా ప్రాధాన్యత కలిగిన

# ఆపరేషన్ సిందూర్‌పై దోవల్ తొలిసారి

- 88 గంటల ఆపరేషన్ వెనుక వ్యూహాలు వెల్లడించనున్న ఎన్ఎస్ఏ
- 'భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దు'
- పహల్గామ్ దాడికి ప్రతిగానే ఆపరేషన్ సిందూర్
- పాక్‌లో ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డ భారత దళాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15, సిరి న్యూస్:**

పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తొలిసారిగా ఇచ్చిన ఇంటర్వ్యూ 'డీక్లాసిఫైడ్: ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రసారం కానుంది. రెండు భాగాలుగా రూపొందించిన ఈ డాక్యుమెంటరీ సిరీస్ ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీ ఛానల్, డిస్కవరీ+లో ప్రసారం కానుంది. దాదాపు 88 గంటల పాటు సాగిన సైనిక చర్య వెనుక వ్యూహాలు, కీలక నిర్ణయాలపై దోవల్ ఇందులో వివరించనున్నారు.

**సహనాన్ని బలహీనతగా చూడొద్దు**

భారత్ సహనంతో వ్యవహరించే దేశమే అయినప్పటికీ బలహీనమైనది కాదని దోవల్ స్పష్టం చేశారు. తమ సహనాన్ని బలహీనతగా భావించవద్దని, అవసరమైతే భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుని గట్టి దెబ్బ కొట్టగలదని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యులైన సంస్థల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే ఆపరేషన్ సిందూర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా..**

2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్‌కు చెందిన శిక్షణ శిబిరాలు, కార్యాలయాలను భారత దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. అనంతరం పాక్ సైన్యం దాడులకు ప్రయత్నించడంతో భారత క్షిపణులు, యుద్ధ విమానాలు పాకిస్థాన్‌లోని పలు సైనిక స్థావరాలపై దాడులు చేశాయి.

**88 గంటల పాటు సైనిక ఘర్షణ**

భారత్ చేపట్టిన ప్రతిదాడుల్లో పాకిస్థాన్‌లోని పది కంటే ఎక్కువ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరం కూడా ఈ దాడుల పరిధిలోకి వచ్చింది. అణ్వాయుధ దేశాలైన భారత్, పాకిస్థాన్‌ల మధ్య సుమారు 88 గంటల పాటు సైనిక ఉద్రిక్తత కొనసాగింది. చివరకు కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి.

# యూపీఐ సేవల్లో తీవ్ర అంతరాయం

- ఆన్‌లైన్ చెల్లింపులు నిలిచిపోయాయంటున్న యూజర్లు
- ఫోన్‌పే, గూగుల్‌పే సహా పలు యాప్‌లలో సమస్యలు
- డబ్బులు కట్ అయ్యాయో లేదో తెలియక వినియోగదారుల ఆందోళన

**న్యూఢిల్లీ, ఆగస్టు 15, సిరి న్యూస్:**

దేశవ్యాప్తంగా యూపీఐ ఆధారిత ఆన్‌లైన్ చెల్లింపుల్లో తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఫోన్‌పే, గూగుల్‌పే తదితర యూపీఐ సేవల్లో లావాదేవీలు విజయవంతం కావడం లేదంటూ పలువురు వినియోగదారులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్నారు. #UPI, #UPIDown హ్యాష్‌ట్యాగ్‌లతో తమకు ఎదురవుతున్న సమస్యలను పంచుకుంటున్నారు.

**లావాదేవీలు నిలిచిపోతున్నాయంటూ..**

యూపీఐ ద్వారా చెల్లింపులు చేసేందుకు ప్రయత్నించినప్పుడు పిన్ నమోదు చేసిన తర్వాత లావాదేవీ పూర్తికాకుండా లోడింగ్‌లోనే నిలిచిపోతోందని యూజర్లు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో చెల్లింపు విఫలమైందా, ఖాతా నుంచి డబ్బు కట్ అయ్యిందా అనే విషయం కూడా స్పష్టంగా తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అత్యవసర చెల్లింపులకూ ఇబ్బందులు**

ప్రస్తుతం నగదు వెంట తీసుకెళ్లే అలవాటు తగ్గిపోవడంతో యూపీఐ సేవలపై ఆధారపడుతున్న వారికి ఈ అంతరాయం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా అత్యవసర లావాదేవీలు కూడా పూర్తికాకపోవడంతో వినియోగదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

**ఎన్‌పీసీఐ స్పందనపై ఆసక్తి**

యూపీఐ సేవల్లో అంతరాయానికి కారణాలు ఏమిటనే దానిపై ఇప్పటివరకు స్పష్టత రాలేదు. ఈ సమస్యపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్పందించాల్సి ఉంది. సేవలు ఎప్పుడు సాధారణ స్థితికి వస్తాయనే దానిపై వినియోగదారుల్లో ఆసక్తి నెలకొంది.

# నక్సల్స్ రహిత భారత్ దిశగా భారీ విజయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14, సిరి న్యూస్:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో దేశం సాధించిన ప్రగతి, అంతర్గత భద్రత, ఉగ్రవాదంపై పోరాటం, న్యాయ వ్యవస్థ బాధ్యతలను ప్రస్తావించారు. భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా సాధించిన పురోగతి అత్యంత కీలక విజయాల్లో ఒకటని పేర్కొన్నారు.

**నక్సలిజంపై కీలక విజయం**

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయని రాష్ట్రపతి తెలిపారు. ముఖ్యంగా బస్తర్ వంటి సున్నిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకోవడంతో పాటు స్థానిక ప్రజలు తమ సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా భాగస్వాములవుతున్నారని చెప్పారు. ఇది దేశంలో చోటుచేసుకుంటున్న సానుకూల మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు.

**ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక**

ఉగ్రవాదులు, వారికి సహకరించే వ్యక్తులు ఎక్కడ దాక్కున్నా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్రపతి హెచ్చరించారు. సరిహద్దుల్లో ఉగ్రవాద మౌలిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడంలో భారత సాయుధ దళాల సామర్థ్యాన్ని 'ఆపరేషన్ సిందూర్' ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రశంసించారు. ఖచ్చితమైన లక్ష్య ఛేదన సామర్థ్యంతో దేశ భద్రతకు సైన్యం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

**అందరికీ న్యాయం అందాలి**

ఆర్థిక వనరులు, స్థోమత లేక ఏ ఒక్క పౌరుడు న్యాయానికి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. సామాన్యులకు సైతం సత్వర న్యాయం అందినప్పుడే ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతమవుతాయని అన్నారు.

**ఐక్యంగా ముందుకు సాగాలి**

భారత్ 80వ స్వాతంత్ర్య వసంతంలోకి అడుగు పెడుతున్న వేళ దేశ రక్షణ, అంతర్గత భద్రత, సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని ఆమె పేర్కొన్నారు.

## వావిలాలలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

### జాతీయ సమైక్యతకు ఇవే నిదర్శనం: బిజెపి కన్వీనర్ మద్దూరి రాజు

**పటాన్ చెరు, ఆగస్టు 14, (సిరి న్యూస్):**



గడ్డ పోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో బిజెపి కన్వీనర్, అధ్యక్షులు మద్దూరి రాజు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ఘనంగా జరిగింది. నాయకులు, విద్యార్థులు త్రివర్ణ పతాకాలు చేతబూని భారత్ మాతా కీ జై... నినాదాలతో వీధుల గుండా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరి రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటి చెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నల్లగండ్ల అశోక్ కుమార్, వడ్ల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు అగ్రారం వెంకటేష్, ఓం కార్, శివ, రమణసింగ్, రాజు, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుజాత యాదవ్ కు ఘన నివాళి



**రామచంద్రాపురం, ఆగస్టు 14 (సిరి న్యూస్):**

రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు మాజీ చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ మృతి చెందడంతో పలువురు ప్రముఖులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుజాత యాదవ్ ప్రజా సేవలో అందించిన సేవలను వారు స్మరించుకున్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## ఘనంగా అష్టావధాన కార్యక్రమం..

### తన ప్రతిభతో సభికులను అలరించిన అష్టకాల విద్యాచరణ్



**రామచంద్రపురం, ఆగస్టు 14 (సిరి న్యూస్):**

శ్రీమాన్ కొండపాక రంగాచార్యుల వారి గృహంలో శుక్రవారం అష్టావధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అవధాని అష్టకాల విద్యాచరణ్ తనదైన శైలిలో అవధాన ప్రతిభను ప్రదర్శిస్తూ పృచ్ఛకులు, సాహిత్య ప్రియులు, సభికులను అలరించారు. సభాధ్యక్షులుగా కొండపాక రంగాచార్యులు, సంచాలకులుగా శిరిసనగళ్ వేంకటరమణాచార్యులు వ్యవహరించారు. పృచ్ఛకులుగా మదునూరి సూర్యనారాయణ శర్మ నిషిద్ధాక్షరి, భువనగిరి పురుషోత్తం అప్రస్తుత ప్రసంగం, వి. నాగభూషణం సమస్య, వెంకటకృష్ణమాచార్యులు దత్తపది, మైత్రేయి ఆశువు, లావణ్య వర్ణన, రంగాచార్యులు అంత్యాక్షరి విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, పండితులు, పలువురు ప్రముఖులు పాల్గొని అష్టావధానాన్ని ఆసక్తిగా వీక్షించారు.

## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని కాపాడాలి.

### రామాయంపేట ఎస్సై బాలరాజు



**రామాయంపేట, ఆగస్టు 14 (సిరి న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని రామాయంపేట ఎస్సై బాలరాజు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి ఎస్సై బాలరాజు మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చెట్ల ప్రాధాన్యతపై విద్యార్థులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి, ఉప సర్పంచ్ బాబు నాయక్‌తో పాటు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు





- 250 మందికి పైగా యువకుల రక్తదానం.. ఉచిత వైద్య శిబిరం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ
- భారీ సంఖ్యలో పాల్గొన్న జిఎంఆర్, జివిఆర్ యువసేన సభ్యులు
- గూడెం విష్ణువర్ధన్ రెడ్డి సేవలను స్మరించుకున్న నాయకులు

**పటాన్ చెరు , ఆగస్టు 14, (సిరి న్యూస్)**

స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. జయంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్, షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేటలో తిరంగా ర్యాలీ





**పెద్ద శంకరంపేట, ఆగస్టు (14, సిరి న్యూస్).:**

మండల కేంద్రమైన పెద్ద శంకరం పేట లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేత పట్టుకొని పట్టణ పురవీధు ల గుండా తిరంగా ర్యాలీ నిర్వహించారు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట లో గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా న్యూ బస్టాండ్ ల మీదుగా విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాను పట్టణ పుర వీధుల మీద ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.బిజే వైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ.. బిజెపి నాయకులు అనిల్. సురేష్, సంస్కార్ విద్యాలయ కరస్పాండెంట్ సీతారామారావు, అంజయ్య సుకుమారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గీతం 'సెలెస్టియా 2026'తో ఫ్రెషర్స్ కు స్వాగతం

### స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుక

**పటాన్ చెరు, ఆగస్టు 14, (సిరి న్యూస్)**




:హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'సెలెస్టియా 2026' ఫ్రెషర్స్ పార్టీని ఆగస్టు 14న నిర్వహించింది. సంగీతం, నృత్యం, వినోదం, స్నేహభావంతో నిండిన ఉత్సాహ భరితమైన వేడుకతో 2026-27 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఈ వేడుకతో స్వాగతం పలికింది. ఈ కార్యక్రమం ఫ్రెషర్స్ కు తమ సీనియర్లు, సహచరులతో కలిసి మాట్లాడటానికి, కొత్త స్నేహాలను పెంచు కోవడానికి, గీతం కమ్యూనిటీలో భాగం కావడానికి ఒక ఉత్సాహ భరతిమైన వేదికను అందించింది. ఉత్సాహ భరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆసక్తికరమైన ఆటలు, సంగీతం, అనేక సరదా కార్యకలాపాలతో ప్రాంగణం కళకళలాడుతూ, పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా గ్లామరస్ ర్యాంప్ వాక్. ఇక్కడ ఫ్రెషర్స్ తమ ఆత్మవిశ్వాసం, హుందాతనం, వ్యక్తిత్వం, శైలిని ప్రదర్శించారు. వారి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ఉత్తేజకరమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గీతం నాయకుల చేతుల మీదుగా మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్లకు సత్కారం చేయడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ నాయకత్వం మాట్లాడుతూ, కొత్త విద్యార్థుల కోసం ఆసక్తికరమైన, స్వాగత పూర్వకమైన వేదికను ఏర్పాటు చేసినందుకు విద్యార్థి నిర్వాహకుల కృషిని అభినందించారు. 'సెలెస్టియా 2026' ఫ్రెషర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, వారిలో జట్టు స్ఫూర్తిని, స్నేహాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, గీతం సమాజం పట్ల బలమైన అనుబంధ భావాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు. గీతంలో తమ విద్యా ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్లు తమ సీనియర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో ఈ వేడుకలు ఆనందంగా ముగిశాయి.





# కురుమ రైతు భూమిని కబ్జా చేస్తే సహించం

- లహరి రిసార్ట్స్ యజమానిపై కురుమ సంఘం నేతల ఆరోపణలు
- 2 వేల మందితో ధర్నా చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 14 (సిరి న్యూస్):**



కురుమ రైతు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ లహరి రిసార్ట్స్ యజమాని గడ్డిపాటి హరిబాబుపై తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్–2 నాయకులు ఆరోపణలు చేశారు. శుక్రవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్యానెల్–2 అధ్యక్షుడు దొడ్డి శ్రీనాథ్‌తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు మాట్లాడారు. పటాన్‌చెరు మండలం భానూర్ గ్రామానికి చెందిన కురుమ రైతు కరికే సత్యనారాయణ 1994లో భూమిని కొనుగోలు చేశారని, 2004లో రిసార్ట్స్‌కు దారి కోసం రెండు ఎకరాల భూమిని హరిబాబుకు విక్రయించారని తెలిపారు. అయితే మరో రెండు ఎకరాల భూమిని కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లలో తప్పులు ఉన్నాయని, వాటి ఆధారంగా భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని పేర్కొన్నారు. రైతు భూమి విషయంలో హరిబాబు తన పద్ధతి మార్చుకోవాలని కురుమ సంఘం నాయకులు సూచించారు. సమస్య పరిష్కారం కాకపోతే సుమారు 2 వేల మందితో రిసార్ట్స్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. కురుమ రైతులకు అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు.

# స్వాతంత్య్ర వేడుకలకు పటిష్ట భద్రత





**మెదక్ లో బాంబ్ ,డాగ్ స్క్వాడ్ లతో విస్తృత తనిఖీలు.**

**మెదక్ ఆగష్టు,14(సిరి న్యూస్)**

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లు, కలెక్టరేట్, కోర్టు ప్రాంగణంతో పాటు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, పరిసరాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.తనిఖీల్లో ఎస్సై విట్టల్, హెడ్ కానిస్టేబుళ్లు ఫస్సియొద్దీన్, రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, దుర్గ ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం..

- వెలిమెల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ
- స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌కుమార్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం
- 60 మంది విద్యార్థులకు అందజేత

**రామచంద్రపురం, ఆగస్టు 14 (సిరి న్యూస్)**



విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజ్‌కుమార్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్‌కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెలిమెల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాల్వగడ్డ రాజ్‌కుమార్ 60 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలు విద్యార్థుల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని రాజ్‌కుమార్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించిన రాజ్‌కుమార్ ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్‌కు మార్‌కు పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నం.





- తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు.
- జప్తి శివునూరు గ్రామ సర్పంచ్ నరసింహులు, ఉప సర్పంచ్ గంగమయ్య రాములు.
- పొలాల దారి వివాదంపై గ్రామస్తుల వివరణ.

**రామాయంపేట, ఆగస్టు 14 (సిరి న్యూస్)**

మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యేషబ్బీర్ అలీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు తప్పుడు ప్రచారం చేశారనీ , ఆ ప్రచారాన్ని ఎవరు కూడా నమ్మవద్దని నార్సింగ్ మండలం జప్తి శివునూరు గ్రామ సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ గంగమయ్య రాములు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు చెందిన వ్యవసాయ క్షేత్రం వద్ద పొలాలకు వెళ్లే దారికి సంబంధించి ఇటీవల జరిగిన వివాదంపై సర్పంచ్ ఉప సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు గ్రామస్తులు స్పష్టత ఇచ్చారు. ప్రహరీ గోడ కూల్చివేత కూల్చివేత విషయంలో తమవైపు పొరపాటు జరిగిందని, పూర్తి అవగాహన లేకపోవడంతో అపార్థం ఏర్పడిందని గ్రామ సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ గంగమయ్య రాములు కుల సంఘాల పెద్దలు మరియు గ్రామ ప్రజలు తెలిపారు. పొలాలకు వెళ్లే దారితో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగలేదని వారు స్పష్టం చేశారు. షబ్బీర్ అలీ తన సొంత ఖర్చులతో రైతులు, గ్రామస్తులు పొలాలకు వెళ్లేందుకు దారిని అభివృద్ధి చేశారని తెలిపారు. అలాగే ఆయనకు సంబంధించిన స్థలంలోనే ప్రహరీ గోడ నిర్మించుకున్నారని, ఎవరి భూమిని ఆక్రమించలేదని, ఎలాంటి భూ కబ్జాకు పాల్పడలేదని పేర్కొన్నారు. తమకు అందుబాటులో ఉన్న సమాచారం మేరకు రైతులు ఉపయోగించే దారిని ఎక్కడా మూసివేయలేదని గ్రామస్తుల తరపున సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ గంగమయ్య రాములు స్పష్టం చేశారు. జరిగిన ఘటనపై తమ అవగాహనలోపం కారణంగా అపార్థం ఏర్పడిందని, ఈ విషయంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి గ్రామస్తుల తరపున క్షమాపణలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు ఈ ఘటనను వేరే విధంగా చిత్రీకరించి వార్తా ప్రయోజనాల కోసం వివాదాన్ని పెద్దదిగా చేశారని, షబ్బీర్ అలీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని వారు ఆరోపించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. రైతుల పొలాలకు వెళ్లే దారికి ఎలాంటి ఇబ్బంది లేదని, దారి అభివృద్ధి చేయడంతో రైతులకు మరింత సౌకర్యం కలిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ వ్యవహారంపై అనవసర అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావివ్వకుండా వాస్తవ పరిస్థితులను గుర్తించాలని సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ గంగమయ్య రాములు కోరారు. అలాగే రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు ఈ భూమిని సర్వే చేసి ఎక్కడ కూడా ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఎలాంటి దారిని కూడా మూసివేస్తూ ప్రహరీ గోడ కట్టలేదని అధికారులు తెలిపారు.

# నేడు మెదక్ లో అఖండ భజన



- రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు.
- అంగరంగ వైభవంగా చమన్ హనుమాన్ మందిరం వద్ద భజన కార్యక్రమం.
- ఆత్మీయ హిందూ బంధువులందరికి ఇదే మా సాధార ఆహ్వానం.
- రామభక్త భజన పరివార్ అధ్యక్షులు మందాపురం సతీష్.

**మెదక్ ఆగష్టు,14(సిరి న్యూస్)**

నేడు మెదక్ పట్టణంలో జరుగబోయే భారీ అఖండ భజన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని,<రామభక్త భజన పరివార్ అధ్యక్షులు మందాపురం సతీష్ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం గం05:30 నుండి రాత్రి 12గంటల వరకు భజన కార్యక్రమాలు జరుగుతాయాన్నారు.శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, చమన్,లో రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగే సామూహిక భజన కార్యక్రమంలో హిందు బంధువులు పుర ప్రముఖులు కళాకారులు కలాభిమానులు అందరూ కుటుంబ సమేతంగా హాజరు కావాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భజన బృందలు, మరియు భక్తులు విచ్చేసి భజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి పృథ్వి రాజ్, ప్రతాప్ రెడ్డి,కోశాధికారి రోహన్ గౌడ్,అభినయ్ చారి,కార్యదర్శి లోకేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ ఊరడి భరత్,నవీన్ గౌడ్ కార్యవర్గ సభ్యులు గుండు రమేష్, సాయిరాం ఎల్లంకి శ్రీను తదితరులు ఉన్నారు.

# తడి పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలి....

**రామాయంపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్.**



**మెదక్, ఆగస్టు 14 (సిరి న్యూస్)**

తడి పొడి చెత్త పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రామాయంపేట పట్టణ మున్సిపల్ కమిషనర్ రవీందర్ చెప్పారు. శుక్రవారం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తడి పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. చెత్తాచెదారం రోడ్లపై వేయడం వల్ల దుర్వాసన వెదజల్లి పలు రోగాలు వస్తాయని తెలిపారు. ప్రతి విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం చెత్తబుట్టలను సరపర చేస్తుందని తెలిపారు. వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు. తడి పొడి చెత్త పై విద్యార్థులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ గూడూరు మల్లేశం, అధ్యాపకులు శ్రీనివాస్, అశోక్ గౌడ్ విద్యార్థులు ఉన్నారు.

# చెల్మెడ కమాన్ నుంచి నందగోకుల్

- వరకు రోడ్డు పనులు చేపట్టండి.
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**.రామాయంపేట,(నిజాంపేట) ఆగస్టు 14 (సిరి న్యూస్)**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్ గ్రామం వరకు డాంబర్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మెదక్మా జీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నస్కల్, నందగోకుల్, చల్మెడ గ్రామాల మీదుగా కమాన్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయని, అనంతరం తాము ఎన్నికల్లో ఓడిపోవడంతో రోడ్డు పనులను పట్టించుకునే వారు లేకుండా పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు గెలిచి ఏడాది పూర్తవుతున్నా రోడ్డు పనులపై దృష్టి సారించలేదని ఆరోపించారు. దీంతో నస్కల్ గ్రామస్తులు నిరాహార దీక్ష చేపట్టగా, కేవలం నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపట్టి మిగిలిన రోడ్డు పనులను అర్ధంతరంగా వదిలేశారని అన్నారు.

## జూనియర్ కళాశాలల్లో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు

### జోగిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కృష్ణారెడ్డి, చిట్టిబాబు



**జోగిపేట, ఆగస్టు 14, (సిరి న్యూస్):**

ప్రభుత్వ కళాశాలల్లో పేద, మద్యతరగతికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటారని గుర్తించి ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను సైతం పంపిణీకి శ్రీకారం చుట్టిందని జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఎ.చిట్టిబాబు ముదిరాజ్‌లు అన్నారు. శుక్రవారం జోగిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రజిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో చదువుకునేటటువంటి పేద విద్యార్థిని విద్యార్థుల కొరకు పాఠ్యపుస్తకాలతోపాటు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కూడా ఈ సంవత్సరం నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే ప్రతి పేద విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ప్రభుత్వం చేపట్టే ఇటువంటి పథకాలను సక్రమంగా వినియోగించుకొని చదువులో రాణించాలని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అరుణ్‌కుమార్, అధ్యాపకులు విఠల్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, మల్లేశం, రాజకుమార్ అనిత, ప్రవీణ్ కుమార్ ,బాలాజీ, మిరాజ్, గౌసుద్దీన్, సరితలు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం విద్యార్థుల గర్జన..

- 20 వేల ఉద్యోగాలతో అదనపు ప్రకటన ఇవ్వాలి..
- నిరుద్యోగుల ఆశలతో ఆటలొద్దు..
- లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (సిరి న్యూస్)**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల్లో నెలకొన్న నిరాశను తొలగించేందుకు ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాలు టీవీయూవీ, జీవీఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఆందోళనకు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం ప్రకటించిన ఉద్యోగ ఖాళీల సంఖ్యను కనీసం 20 వేలకు పెంచి అదనపు ఉద్యోగ ప్రకటన విడుదల చేయాలని విద్యార్థి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.<బెల్లంపల్లిలోని బీసీ వసతి గృహం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడంతో వేలాది మంది నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ ప్రకటనల జాప్యంతో వయోపరిమితి దాటిపోవడం, ఆర్థిక ఇబ్బందులు పెరగడం, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై ఒత్తిడి అధికమవుతోందన్నారు. అన్ని శాఖల్లోని ఖాళీలను సమగ్రంగా గుర్తించి, కనీసం 20 వేల పోస్టులతో అదనపు ఉద్యోగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ ఖాళీలను దశలవారీగా భర్తీ చేసేందుకు స్పష్టమైన ఉద్యోగ నియామక ప్రణాళిక ప్రకటించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడటం మానుకోవాలని హెచ్చరించారు. తక్షణమే ఖాళీల వివరాలు సేకరించి 20 వేల ఉద్యోగాలతో అదనపు ప్రకటన విడుదల చేయకపోతే విద్యార్థులు, నిరుద్యోగులను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, విద్యార్థి నాయకులు అభిరామ్, సంతోష్, హరీష్, మధు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గిన మోదీ ప్రభుత్వం: పాండురంగారెడ్డి



**రామచంద్రపురం, ఆగస్టు 14 (సిరి న్యూస్) :**

దేశ సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు, కార్మిక–రైతు హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం బీరంగూడ కమాన్ వద్ద కాగడాల ప్రదర్శన నిర్వహించారు. "దేశాన్ని కాపాడాలి–ప్రజల హక్కులను రక్షించాలి", "కార్మిక–రైతు ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ప్రయోజనాల కంటే అమెరికా, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను బలహీనపరిచే చర్యలను నిలిపివేయాలని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు లాభదాయకమైన మద్దతు ధర కల్పించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతం, కులం పేరుతో విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టి కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏటి నాయిక్, జార్జి, ఎం. శ్రీనివాసు, బి. అర్జున్, గణేష్, వీరాస్వామి, జైరాం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దందాపై రగడ!.. జర్నలిస్టుపై దాడి యత్నం!..






- కన్నెపల్లిలో రేషన్ మాఫియా కలకలం..
- రేషన్ దందా బట్టబయలు!..
- నిజాలు రాశారని విలేకరిపై ప్రాణాంతక దాడి యత్నం..
- జర్నలిస్టుపై దాడి..కన్నెపల్లిలో కలకలం రేపిన ఘటన..
- కళ్లారా చూసిన మండలం నివ్వెరపోయింది..

**మంచిర్యాల, జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( సిరి న్యూస్ ):**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది! మండల రేషన్ డీలర్ల సమావేశంలో, గ్రామాల్లో యథేచ్ఛగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన ఆంధ్రప్రభ విలేకరి తాళ్లపల్లి రాజలింగుపై డీలర్ల ముఠా ఏకంగా మూకుమ్మడిగా విరుచుకుపడింది! నిజాన్ని నిర్భయంగా బయట పెట్టినందుకు ఒక జర్నలిస్టుపైనే ఇంతటి దుశ్చర్యకు ఒడిగట్టడం యావత్ మండలాన్ని కుదిపేస్తోంది!.

**చంపేస్తాం..బాహాటంగా ప్రాణ బెదిరింపులు!..**

కళ్లెదుటే జరిగిన ఈ ఘటనలో రెచ్చిన డీలర్ ప్రశాంత్ అనే వ్యక్తి అత్యుత్సాహంతో రెచ్చిపోయి, తనకు రేషన్ డీలర్‌షిప్ లేకపోయినా అది తన వెంట్రుకతో సమానమని విర్రవీగుతూ, ఇంకోసారి మా డీలర్ల గురించి మాట్లాడితే చంపేస్తాం అంటూ బాహాటంగా ప్రాణ బెదిరింపులకు దిగడం సర్వత్రా సంచలనం రేపింది!.

**హైకోర్టు ఆదేశాలు బేఖాతరు.. జర్నలిస్టులపై యథేచ్ఛగా దాడులు..**

జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిని కటకటాల వెనక్కి పంపాలని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏకంగా హైకోర్టే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ ఆదేశాలు బేఖాతరవుతున్నాయి! నిజాలు వెలికితీసే ప్రతి జర్నలిస్టుపైనా ఇలాంటి దాడులు, బెదిరింపులు కొనసాగుతూనే ఉండటం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది!..

**జర్నలిస్టు సంఘాలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందా?..**

ఈ ఘటనపై స్పందించిన మండల పత్రికా విలేకరులు, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టు సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. నిజాలు రాసే కలానికి రక్షణ కరువైతే, భవిష్యత్తులో మరింత మంది జర్నలిస్టులు ఇలాంటి దాడులకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు!..

**ఒకవైపు ప్రభుత్వం ఉక్కుపాదం..మరోవైపు మాఫియా రాజ్యం!..**

రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని అధికారులను గట్టిగా ఆదేశించిన నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉండటం విస్మయం కలిగిస్తోంది! అధికారులను చాకచక్యంగా మభ్యపెట్టి, లక్షలు కోట్లలో సంపాదిస్తున్న రేషన్ మాఫియాకు కొందరు డీలర్లే వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి! ప్రభుత్వ ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా అన్న ప్రశ్న ఇప్పుడు మండలవ్యాప్తంగా తలెత్తుతోంది!..

**దొరల పాలనలా సాగుతున్న అక్రమాల దందా..బండారం బట్టబయలు!..**

కన్నెపల్లి మండలంపై స్థానికులు ఇప్పుడు నేరుగా బాంబు పేల్చారు! మండలంలో అధికార పార్టీకి చెందిన కొందరు వర్గాలే రేషన్ దందా, ఇసుక దందా, బెల్ట్ షాపుల దందాను శాసిస్తున్నారని, అధికారులు కళ్లు మూసుకుని దొరల పాలనకు వంతపాడుతున్నారని మండిపడుతున్నారు! జజ్జరవెల్లి గ్రామంలో అయితే రేషన్ లోడు వచ్చిన మరుక్షణమే బహిరంగ మార్కెట్‌లో దర్జాగా అమ్మేస్తున్నారని, పురుగులు పట్టిన, పాడైపోయిన బియ్యాన్ని పేదలకు నిర్లజ్జగా అంటగడుతున్నారని ఆరోపణల వర్షం కురుస్తోంది. ఎదురుప్రశ్నించే ప్రతి ఒక్కరిపైనా కేసులు, దాడులు చేయిస్తున్నారని, ఈ మొత్తం దందా వెనుక ఓ మండల స్థాయి నాయకుడి కుట్ర దాగి ఉందని గ్రామస్తులు నిప్పులు చెరుగుతున్నారు..

**ప్రజల ఒకే డిమాండ్..ఇప్పటికైనా కళ్లు తెరవండి!..**

జర్నలిస్టుపై దాడి యత్నం ఘటనతో భగ్గుమన్న స్థానికులు, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే కదిలి అక్రమ రేషన్ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, డీలర్ల నల్లబజారు నిర్వాకాన్ని బట్టబయలు చేసి దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు న్యాయబద్ధంగా బియ్యం అందేలా చూడాలని హోరెత్తిస్తున్నారు. నిజం రాసిన కలానికి బెదిరింపులా? ఇది కేవలం ఒక విలేకరిపై దాడి కాదు, సత్యంపైనే, ప్రజాస్వామ్యంపైనే జరిగిన దాడిగా యావత్ మండలం భగ్గుమంటోంది..

# ఇళ్ల ఖాళీకి నెల రోజుల గడువు..

- రైల్వే అధికారులను కోరిన బండలగూడ నిర్వాసితులు
- యాదగిరి యాదవ్ నేతృత్వంలో అధికారులకు వినతిపత్రం
- విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు




**రామచంద్రపురం, ఆగస్టు 14 (సిరి న్యూస్) :**

సుమారు 50 ఏళ్లుగా బండలగూడలో నివాసం ఉంటున్న తమకు ఇళ్లు ఖాళీ చేసేందుకు సమయం ఇవ్వాలని రైల్వే అధికారులను నిర్వాసితులు కోరారు. రామచంద్రాపురం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ నేతృత్వంలో శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్వే డివిజనల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లిన నిర్వాసితులు అడిషనల్ డివిజనల్ మేనేజర్ ముత్యాల నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ.. తరతరాలుగా బండలగూడలో నివాసం ఉంటూ జీవిస్తున్నామని తెలిపారు. ఈ నెల 7న ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు అందాయని, వృద్ధులు, మహిళలు, చిన్నారులతో ఉన్న కుటుంబాలు ఒక్కసారిగా ఇళ్లు ఖాళీ చేయడం ఇబ్బందికరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే వరకు మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. వారి విజ్ఞప్తిపై అడిషనల్ డివిజనల్ మేనేజర్ ముత్యాల నాయుడు సానుకూలంగా స్పందిస్తూ నెల రోజుల గడువు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో నిర్వాసితులు ఊరట వ్యక్తం చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, విక్రమ్, శ్రీరాములు, దశరథ్‌తో పాటు బండలగూడ నిర్వాసితులు పాల్గొన్నారు.

# తపాలా పంపిణీలో కొత్త అధ్యాయం..

- హెచ్‌ఏఎల్‌లో కొత్త తపాలా కేంద్రం..
- నాలుగు తపాలా కార్యాలయాలు.. ఒకే కేంద్రం..
- వాహనాలతో వేగవంతమైన పంపిణీ..
- లేఖలు, పార్శిళ్లకు ఇక కొత్త వేగం..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 ( సిరి న్యూస్ ):**

ప్రజలకు లేఖలు, పార్శిళ్లు, ఇతర తపాలా వస్తువులను మరింత వేగంగా చేరవేసేందుకు భారత తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తపాలా పంపిణీ వ్యవస్థను కేంద్రీకృతం చేస్తూ హైదరాబాద్‌లోని హెచ్‌ఏఎల్ ప్రాంతంలో నూతన తపాలా పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించింది. దీంతో నాలుగు పోస్టాఫీసుల పంపిణీ సేవలు ఇకపై ఒకే కేంద్రం నుంచి నిర్వహించనున్నారు. హెచ్‌ఏఎల్ పోస్టాఫీస్ (500042), బాలానగర్ టౌన్‌షిప్ పోస్టాఫీస్ (500037), మనోవికాస్‌నగర్ పోస్టాఫీస్ (500009), బోయిన్‌పల్లి పోస్టాఫీస్ (500011) పరిధిలోని తపాలా పంపిణీ కార్యకలాపాలన్నీ ఇకపై హెచ్‌ఏఎల్ తపాలా పంపిణీ కేంద్రం నుంచే కొనసాగనున్నాయి. దీంతో పంపిణీ ప్రక్రియలో సమన్వయం పెరిగి తపాలా వస్తువులను వేగంగా ప్రజలకు చేరవేసే అవకాశం



ఏర్పడింది. నూతన విధానంలో కేంద్రం పరిధిలోని అన్ని పంపిణీ మార్గాలను యాంత్రీకృత పంపిణీ మార్గాలుగా మార్చారు. పోస్టుమెన్, పోస్టుమహిళలు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల ద్వారా లేఖలు, పార్శిళ్లు, ఇతర తపాలా వస్తువులను ప్రజలకు చేరవేయనున్నారు. ఒకే కేంద్రం నుంచి పంపిణీని సమన్వయం చేయడం ద్వారా ఆలస్యాలను తగ్గించి సేవలను మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. హెచ్.నెం. 6–10–6/క్యూ, సర్వే నంబర్ 80, పవని అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, బాలానగర్ గ్రామం, హెచ్‌ఏఎల్, హైదరాబాద్, 500042, ప్రజలకు మెరుగైన తపాలా సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మార్పు చేపట్టామని, నూతన పంపిణీ విధానానికి ప్రజలు సహకరించాలని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ అనన్య ప్రియ విడుదల చేసిన ప్రకటనలో కోరారు..

## దేశవ్యాప్తంగా పూర్తి వందేమాతరం గీతం ఆలాపన ఆనందదాయకం

### ప్రధాని మోదీకి బీజేపీ కృతజ్ఞతలు.

**రామాయంపేట, ఆగస్టు 15 (సిరి న్యూస్)**

భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతాన్ని పూర్తి రూపంలో ఆలపించాలనే నిర్ణయం దేశవ్యాప్తంగా అమలులోకి రావడం ఆనందదాయకమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వందేమాతరం గీతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా సుమారు మూడు నిమిషాల పాటు పూర్తి గీతాన్ని ఆలపించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పూర్తి వందేమాతరం గీతాన్ని చరణాలతో సహా ఆలపించడం దేశభక్తి భావాన్ని బలపరుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా GO Rt No.1177, GAD ద్వారా మూడు నిమిషాల పాటు వందేమాతరం గీతాన్ని ఆలపించేలా ఉత్తర్వులు జారీ చేయడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న దేశభక్తి, జాతీయ ఐక్యత స్ఫూర్తితో పూర్తి వందేమాతరం గీతాన్ని దేశవ్యాప్తంగా ఆలపించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్‌పై బీజేపీ ఫైర్!..

- బీఆర్ఎస్‌కు బీజేపీ కౌంటర్!..
- బీఆర్ఎస్ మూడో స్థానమే ఎందుకు?..
- రఘునాథ్‌పై వ్యాఖ్యలకు ఘాటు సమాధానం!.
- చర్చకు రండి..సవాల్ విసిరిన బీజేపీ..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (సిరి న్యూస్)**

బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలకు మంచిర్యాల బీజేపీ నాయకత్వం ఘాటుగా స్పందించింది. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేశారని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి స్పష్టం చేశారు. మంచిర్యాల బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ, తమ ఉనికిని చాటుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా బీజేపీపై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వీరబల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీ క్రమశిక్షణ, సిద్ధాంతాలతో పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్‌ను ప్రజలు గత ఎన్నికల్లో మూడో స్థానానికి ఎందుకు నెట్టారో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మాతా శిశు ఆసుపత్రి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, మంచిర్యాల కూగిలో ఏర్పాటు చేసిన ద్వీపాలను తొలగించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ నాయకులు ఏడాది పాటు ప్రజలకు కనిపించలేదని విమర్శించారు. రఘునాథ్ వీరబల్లి మాత్రం గెలుపోటములను సహజంగా తీసుకుంటూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రఘునాథ్ పార్టీలకు అతీతంగా బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాడే వ్యక్తి అని కృష్ణమూర్తి పేర్కొన్నారు. బీజేపీలో పదవులు కుటుంబ వారసత్వంతో రావని, చిన్ననాటి నుంచే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ చర్చకు పిలిచినా తాము సిద్ధమని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. హిందుత్వం, దేశభక్తి తమ పార్టీ సిద్ధాంతాల్లో భాగమని, మతాల మధ్య విభేదాలు సృష్టించడం తమ లక్ష్యం కాదని, అందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడమే తమ ధ్యేయమని కృష్ణమూర్తి తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో డీసీపీ ఆకస్మిక తనిఖీ!..





- పెండింగ్ కేసులపై డీసీపీ గురి!..
- ఫిర్యాదుదారులకు మర్యాదగా సేవలు..
- రికార్డుల నిర్వహణపై ప్రత్యేక నజర్!..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (సిరి న్యూస్)**

పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించేందుకు మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ బెల్లంపల్లి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని పలు విభాగాలు, రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించిన డీసీపీ.. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని ఎస్ ఐ తిరుపతిని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించిన డీసీపీ.. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎస్ ఐ తిరుపతి, స్టేషన్ రైటర్ , కేసుల నమోదు సిబ్బందితో మాట్లాడిన డీసీపీ.. కేసుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయడం, రికార్డులను సక్రమంగా భద్రపరచడం, వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ తనిఖీలో బెల్లంపల్లి గ్రామీణ సీఐ హనూక్ పాల్గొన్నారు.

# స్నాప్‌చాట్ వలలో మహిళలు.35 నుండి 40 తులాల బంగారం దోచుకున్న ఇద్దరు నేరస్థుల అరెస్ట్

**కొంపల్లి.ఆగస్టు 14(సిరి న్యూస్).**



స్నాప్‌చాట్ ద్వారా మహిళలను పరిచయం చేసుకుని తాను సంపన్నుడినంటూ నమ్మించి బంగారు ఆభరణాలను దోచుకుంటున్న ఇద్దరు నిందితులను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. సంగారెడ్డికి చెందిన సాగర్ చౌదరి అలియాస్ సాయి సునీల్ (25) ప్రధాన నిందితుడు కాగా,శివంగుల భరత్ కుమార్ (28) అతడి సహచరుడిగా గుర్తించారు.

సాగర్ చౌదరి స్నాప్‌చాట్ ద్వారా మహిళలను పరిచయం చేసుకుని వారితో సన్నిహితంగా మెలిగి నమ్మకం పెంచుకునేవాడని పోలీసులు తెలిపారు.తాను ధనవంతుడిననే నమ్మకం కలిగించేందుకు అద్దెకు తీసుకున్న ఖరీదైన లగ్జరీ కార్లలో తిరుగుతూ వారిని ఆకట్టుకునేవాడని పేర్కొన్నారు.అనంతరం బాధితుల నుంచి బంగారు ఆభరణాలు తీసుకుని పరారయ్యేవాడని తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని భరత్ కుమార్ తన వ్యాపార పరిచయాల ద్వారా త్వరగా విక్రయించి నగదుగా మార్చేవాడని పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో ఇప్పటి వరకు 20 మంది బాధితులను గుర్తించగా వారి నుండి 35 నుంచి 40 తులాల వరకు బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు నిందితులు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 342/2026 కింద కేసు నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318(4), 303(2), అలాగే 75, 78 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై గతంలోనూ ఆర్‌సీ పురం,ఎల్‌బీనగర్,పేట్ బషీరాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో ఇలాంటి కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. మరికొంత మంది బాధితులు ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్నాప్‌చాట్, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా పరిచయం అయ్యే అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# తిరంగా యాత్రలో పాల్గొన్న కొంపల్లి బిజెపి నాయకులు..

**కొంపల్లి.ఆగస్టు 14(సిరి న్యూస్).**



హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ కార్యక్రమలో భాగంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ట్యాంక్ బండ్ పైన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగింది.కేంద్ర మంత్రులు బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి.కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. నిజాంబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్.ఎమ్మెల్సీ అంజి రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి.గిరివర్ధన్ రెడ్డి.జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజి రెడ్డి.మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి గ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జనార్దన్ రెడ్డి.సీనియర్ నాయకులు మల్లికార్జున్.రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతి సరిత రావు. కొంపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు సతీష్ సాగర్.మేడ్చల్ మల్కాజ్గిరి సీనియర్ జిల్లా నాయకుడు కొంపల్లి భూక్య శంకర్ నాయక్.కొంపల్లి బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి మధుగారు కోశాధికారి మహేందర్ సాగర్.నర్సింగ్ రావు.శేఖర్. అశ్విన్.నరసింహ. మూడు రంగుల జంట పట్టుకొని కలిసి యువతీ యువకులు మహిళలు వివిధ రంగాల్లో ప్రముఖులు ప్రజా ప్రతినిధులు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి



**జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**

**గుమ్మడిదల, ఆగస్టు 14 (సిరి న్యూస్):**

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్ సూచించారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలోని రైతు వేదికలో శుక్రవారం పటాన్‌చెరు ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నీటి వినియోగం తక్కువగా ఉండే పెసర, మినుము, జొన్న, కంది తదితర ఆరుతడి పంటలతో పాటు కూరగాయల సాగుపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతను అధిగమించడంతో పాటు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు ఇప్పటి నుంచే పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ఏడీఏ మనోహర్, వ్యవసాయ శాస్త్రవేత్త డా. అరుణ, గుమ్మడిదల మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి, ఏఈఓలు సుమిత, వందన, బీటీఎం స్పందన, ఏటీఎం సాయి కిరణ్, ఆత్మ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## సిగాచి బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలి

- ముఖ్యమంత్రికి టీపీ జేఏసీ బహిరంగ లేఖ
- సంగారెడ్డి జిల్లా సమస్యగా సిగాచి బాధితుల సమస్యను పరిష్కరించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 14, అఖండదీపం:**

సిగాచి ఇండస్ట్రీస్ ఘోర ప్రమాదం జరిగి 13 నెలలు గడిచినా బాధిత కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరగకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ టీపీ జేఏసీ సంగారెడ్డి జిల్లా కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం బహిరంగ లేఖను విడుదల చేసింది. సంగారెడ్డి జిల్లా శాంతినగర్‌లోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ బహిరంగ లేఖను విడుదల చేశారు. ముఖ్యమంత్రి సంగారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా, సిగాచి బాధిత కుటుంబాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ బహిరంగ లేఖను విడుదల చేసినట్లు టీపీ జేఏసీ జిల్లా కమిటీ తెలిపింది.

**రూ.1 కోటి పరిహారంలో రూ.58లక్షలు పెండింగ్**

సిగాచి ప్రమాదంలో బాధితులైన 54 కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.1 కోటి పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని, ఇప్పటివరకు రూ.42 లక్షలు మాత్రమే అందాయని, మరో రూ.58 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని టీపీ జేఏసీ తెలిపింది. మిగిలిన రూ.58 లక్షలను వెంటనే విడుదల చేసి, 54 బాధిత కుటుంబాలకు ప్రకటించిన పూర్తి రూ.1 కోటి పరిహారం అందేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా 11 మంది బాధితులకు, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.1 లక్ష ఎక్స్‌గ్రేషియా 8 మంది బాధితులకు ఇంకా అందలేదని కమిటీ తెలిపింది. ఈపీఎఫ్ ఈడీఎల్, ప్రయోజనాలు పెండింగ్‌లో ఉన్న బాధితులకు, అలాగే 25 మంది బాధితులకు పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ ఈఎస్ఐ, ప్రయోజనాలను వెంటనే అందించాలని కోరింది.

**ప్రమాదం తర్వాత కార్మికులను తొలగించడం అన్యాయం**

ప్రమాదం అనంతరం కంపెనీలో పనిచేస్తున్న పలువురు కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించారని, వారికి చట్టబద్ధంగా అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందలేదని టీపీ జేఏసీ ఆరోపించింది. ప్రమాద సమయంలో కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు పొందినప్పటికీ, ప్రమాదం తర్వాత వారిని వదిలించుకోవడం బాధ్యతారాహిత్యమైన చర్యగా కమిటీ పేర్కొంది. కంపెనీ నుంచి తొలగించబడిన కార్మికుల వివరాలను సేకరించి, వారికి చట్టబద్ధంగా అందాల్సిన వేతన బకాయిలు, పీఎఫ్ ఈఎస్ఐ, ఇతర ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది. కంపెనీ తన బాధ్యతల నుంచి తప్పించుకోకుండా సంబంధిత కార్మిక శాఖ ద్వారా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది. తీవ్రంగా గాయపడిన ముగ్గురికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ కుమార్ చౌదరి, సుష్మ, దివ్యలకు ప్రస్తుతం ఇచ్చిన రూ.10 లక్షల పరిహారం సరిపోదని టీపీ జేఏసీ పేర్కొంది. వారి గాయాల తీవ్రత, భవిష్యత్తు వైద్య ఖర్చులు, ఉపాధి నష్టం, శారీరక–మానసిక వేదనను పరిగణనలోకి తీసుకొని పరిహారాన్ని రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రిని కోరింది. అలాగే ఉన్నత విద్యావంతులైన సుష్మ, దివ్యలకు వారి విద్యార్హతలకు తగిన విధంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ఫార్మాస్యూటికల్ కంపెనీలలో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి స్థాయిలో ప్రత్యేక సమీక్ష చేయాలి.. సిగాచి ప్రమాదం జరిగి 13 నెలలు గడిచినా బాధితులు ఇంకా పరిహారాలు, ప్రభుత్వ సహాయం, చట్టబద్ధ ప్రయోజనాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండకూడదని టీపీ జేఏసీ స్పష్టం చేసింది. సిగాచి బాధితుల సమస్యను సంగారెడ్డి జిల్లా ప్రత్యేక సమస్యగా పరిగణించి, ముఖ్యమంత్రి స్థాయిలో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, అన్ని పెండింగ్ ప్రయోజనాలను నిర్ణీత గడువులోగా అందించేలా చర్యలు తీసుకోవాలని టీపీ జేఏసీ కోరింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అశోక్ కుమార్, కో–ఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర, కో–కన్వీనర్లు చంద్రారెడ్డి, ఎస్ రామ కృష్ణ, చంద్రమోహన్ చారి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.